

ఎల్ హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌నాయక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట్ మండలంలోని రేకుల చౌడపూర్ గ్రామానికి చెందిన కేతావత్ శంకర్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ధారావత్ గణేష్ నాయక్ జీవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారా గారి చేతుల మీదుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో శంకర్ నాయక్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబడా జాతి బాగుకోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. గిరిజనులకు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా కూడా వారికి అండగా ఉండి న్యాయం కోసం పోరాడుతానని నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతి సంరక్షణ కొరకు పోరాడుతానని పెర్కొన్నారు. కార్యక్రమంలో జీవిఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ నాయక్, జీవిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 3 ఏప్రిల్ 2023



వరికి తెగులు..

రైతన్నకు దిగులు

- పోటాషియం లేక ఎండు తెగులు
- పాలెం పరిశోధనలు ఏమయ్యాయి ?
- చౌట భూముల్లో అధికం
- దిగుబడి సగానికి పడిపోయే అవకాశం
- ఆందోళనలో రైతన్నలు
- వ్యవసాయ అధికారులు తెగులుపై అవగహన కరువు

వరిపంట సాగు చేసిన రైతన్నకు కష్టాలు వెంటాడుతున్నాయి. చౌట భూముల్లో సాగు చేసిన పంటలకు పోటోషియం సమ పాలల్లో లేని పంటలకు ఎర్రతెగులు సోకింది. ముందుగా తెగులు గుర్తించి నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమౌతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో వ్యవసాయ దిగుబడులు పెంచెందుకు చేస్తున్న పరిశోధనాలయం ఉన్నా... ఇక్కడ తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు.దీంతో దిగుబడి సగానికి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పక్కనే పాలెం పరిశోధనాలయం ఉన్నా ఇక్కడ తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోవడం లేదు.ముఖ్యంగా ఆదిశగా అక్కడ పరిశోధనలు ఉన్నాయో లేవో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఈసారి యాసంగిలో ఉమ్మడి జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలలో వరి పంటను సాగు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఖరీఫ్‌లో అధిక వర్షాలకు పత్తి, వేరుశనగ వంటి పంటలు బాగా దెబ్బతిన్నాయి. యాసంగిలో వేసిన పంటలతోనైనా ఊరట లభిస్తోందనుకుంటే ఈ పంటసైతం రైతన్నలను కష్టాల్లోకి నెట్టుతోంది.ముఖ్యంగా నాగర్‌కర్నూల్ కెఎల్ఐ నీటి ఆధారంగా సుమారు లక్ష ఎకరాలకు పైగా సాగు చేశారు.



జూరాల, కోయిల్‌సాగర్, వనపర్తి సమీపంలో ఉండే సప్తసముద్రాల ఆయకట్టు సాగవుతోంది.అధికంగా వరిసాగయ్యేది చౌట భూముల్లోనే. గత ఏడాది యాసంగిలో సాగు చేసిన భూములనే ఈసారి మళ్లీ వరిపంటను సాగు చేయడం వల్ల పోటాషియం లోపం ఉంటుంది. దీనిని నివారించడంలో రైతులకు అధికారుల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వలేదని రైతులు తెలిపారు.


చుట్టుముట్టిన ఎర్రతెగులు

వరి పంటలకు ఎర్ర తెగులు చుట్టుముట్టింది. ముఖ్యంగా హంస పంటను ఈఏడాది ఎక్కువగా సాగు చేశారు.ఈ సారి వాతావరనం సైతం అనుకూలించలేదు. నారుమళ్లు సైతం ఏపుగా పెరగలేదు. దీనికి తోడు ఎర్రతెగులు సోకింది. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతంలో ఈతెగులు అధికంగా ఉంటుంది. తెలకపల్లి మండలం రఘుపతిపేట, నడిగడ్డ, గుట్టలపల్లి, ఎండబెట్ల వంటి ప్రాంతాలలో ఈ తెగులు అధికంగా కనిపిస్తోంది. వ్యవసాయ అధికారులు సైతం ఈ తెగులు విషయంలో ఎటువంటి అవగహన కల్పించడం లేదు. ఎకారకు 25 కేజీల యూరియా 2 కేజీల ఫోటాషియంను పిచికారి చేయాల్సింది. ఈ విషయం సైతం రైతులకు అవగహన కల్పించడం లేదని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

యూరియా ఫోటాషియం పిచికారి చేయాలి

ఈ జిల్లాలో వరికి అగ్గి తెగులు వచ్చిన మాట వాస్తవమే. ఈ తెగులు నివారణ కోసం మనం ఎకరాపొలానికి 25 కేజీల యూరియా, రెండు కేజీలా పోటాషియం కల్పి చల్లాలి. దీంతో అగ్గి తెగులు పూర్తిగా తగ్గి దిగుబడి పెరుగుతోంది.

వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి నాగర్‌కర్నూల్



వింగితాది

పంట మొత్తం దెబ్బతిన్నది

యాసంగిలో మూడు ఎకరాల వరి సాగు చేశాను. పంట పూర్తిగా ఎర్ర తెగులు వచ్చి ఎండిపోయింది.పంటనష్టం పరిశీలించి సహకారం అందించాలి. లేనిచో అప్పులపాలౌతాం.

హసనోద్దీన్, నడిగడ్డ, తెలకపల్లి



మహనీయుల జీవితాన్ని ఆదర్శం తీసుకోవాలి

- కలెక్టర్ జి.రవినాయక్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

సమాజం కోసం పాటుపడిన మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి ముందుగా జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తర్వాత తెలంగాణ ప్రాంతంలో జన్మించి వివిధ రంగాలలో ప్రముఖులను గుర్తించి అధికారికంగా వారి జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నదని తెలిపారు. గత సంవత్సరం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకున్నామని గుర్తుచేశారు. ఈ సంవత్సరం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని శనివారం రాత్రి తమకు ఆదేశాలు అందాయన్నారు. జిల్లాకు చెందిన మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటకశాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఇదే కార్యక్రమంలో రవీంద్రభారతిలో పాల్గొంటున్న దృష్ట్యా వారి తరఫున జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జిల్లా జిల్లా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సాయిల్ గౌడ్ తదితరులు మాట్లాడారు.

ప్రభుత్వ భూముల వివరాలు పోర్టల్‌లో అప్లోడ్ చేయండి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

సాంఘిక సంక్షేమ ఇళ్ల పట్టాల కై గతంలో గుర్తించిన భూముల వివరాలను సోమవారంలోగా పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ తహసీల్దార్లను ఆదేశించారు .ఆదివారం ఆయన రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లతో సాంఘిక సంక్షేమ ఇళ్ల పట్టాలపై తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ ఇళ్ల పట్టాల కార్యక్రమంలో భాగంగా గతంలో 7 మండలాలలో భూమిని సేకరించడం జరిగిందన్నారు. ఈ వివరాలను మీ-సేవ పోర్టల్ లో అప్ లోడ్ చేయవలసిందన్నారు. ఇందుకగాను సంబంధించి స్కెచ్ ,భూముల వివరాలు, అవసరమైన ధృవపత్రాలను తహసిల్దార్ల స్థాయిలో అప్లోడ్ చేసిన తర్వాత ఆర్డీవో లాగిన్ కి రావడం జరుగుతుందని గుర్తుచేశారు. అనంతరం ఆర్డీఓ లాగిన్‌లో నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ కు వస్తాయని తెలిపారు. ఇందుకు సంబంధించి అప్‌లోడ్ విధానాన్ని ఆయన వివరించారు. వర్క్ ఫ్లోచార్ట్ ను ఆయన తహసిల్దార్లకు వివరిస్తూ... మరోసారి భూమి అందుబాటును దృష్టిలో ఉంచుకుని సోమవారం నాటికి పూర్తి వివరాలను లాగిన్ లో తనకు సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, ఆర్డీఓ అనిల్ కుమార్, తహసీల్దార్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్టు చేయాలి

- కేవీపీఎస్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కోయిలకొండ మండలం వింజమూరు గ్రామంలో గత నెల 28న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్టు చేయాలని దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కళభవనంలో కేవీపీఎస్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ నిర్వహించారు.ఈ సందర్భంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకల సంఘం గౌరవ అధ్యక్షులు బాలయ్య మానిటరింగ్ కమిటీ సభ్యులు .బాలరాజ్ . మ్యాప్స్ అధ్యక్షులు కావాలి కృష్ణయ్యకేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు, వ్యవసాయ కార్మక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు భరత్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టిన వ్యక్తులను అరెస్టు చేయకుండా కేసును నీరుగార్చే ప్రయత్నం పోలీసు అధికారులు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అసలైన నిందితులను అరెస్టు చేయకుంటే చలో ఇంజమూరు చేపడతామని దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. ఇప్పటికే వింజ మూర్ గామంలో ఉన్న దళితులు భయాన్ని గుప్పిట్లో పెట్టుకొని బతుకు తున్నారన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేయలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత గురిజన ప్రజాసంఘాలను కలుపు కొని చలో వింజమూర్ చేపడుతమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి విష్ణు, వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, సహాయ కార్యదర్శి పాండు,ఎస్ఎఫ్ఐ నాయకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జడ్చర్ల

నేటినుంచి పదవ తరగతి పరీక్షలను నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఏడాది పరీక్షలకు మండలంలో 8 పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి మంజుల ఆధ్వర్యంలో అధికారులు కేటాయించారు. ఒక్కొక్క కేంద్రానికి 200 మందికి పైగా విద్యార్థులను పరీక్షలు రాసేందుకు వేశారు. జడ్చర్లలో బాదేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సెయింట్ పాల్స్ సెయింట్,ఆగ్నెస్ సెయింట్ ,ఆన్స్ ఇంగ్లీష్ మీడియం బాలికల ఉన్నత పాఠశాల, జడ్చర్ల జిల్లా పరిషత్ పాఠశాల, కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెమోరియల్ తదితర పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. పది పరీక్షల కేంద్రాల దగ్గర పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఏడాది విద్యార్థులకు అధికారులు ఆరు పేపర్లను నిర్వహిస్తుండగా సైన్స్ పేపర్‌ను రెండు భాగాలుగా దాదాపు మూడు గంటల 20 నిమిషాల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన జామీయ మజీద్ కమిటీ అబ్దుల్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రానికి చెందిన జామీయ మజీద్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ జకీ హైదరాబాద్‌లో ఇటీవలే పవిత్ర మక్కా షరీఫ్ ఉమ్రాయాత్ర పూర్తిచేసుకొని వచ్చిన రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసీవుల్లా ఖాన్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ కలిసి జామీయ మజీద్ అభివృద్ధిపై చర్చించారు. జామీయ మజీద్ అభివృద్ధి కోసం వక్స్ బోర్డు నుంచి సహకారం అందించాలని ఆయన కోరారు. జామియా మజిదను సందర్శిం చాలని కోరారు.

దేశం కోసం అంటూనే.. దేశ సంపద లూటీ : బీఆర్ఎస్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



దేశం కోసం అంటూనే దేశ సంపదను బీజేపీ లూటీ చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు హనీఫ్ అహ్మద్ ప్రశ్నించారు.ఆదివారం మహబూబ్ నగర్ లో మీడియాతో మాట్లాడుతూ విదేశీ పర్యటనల్లో మోదీ తన ప్రసంగంలో స్వదేశాన్ని అవమానపరిచిన విషయాన్ని తప్పుబట్టారు. 2015లో దక్షిణ కొరియా రాజధాని సియోల్ నగరంలో "ఇంత మురికి దేశంలో పుట్టినందుకు సిగ్గుపడితున్నాను " (ఇత్నా గంధా దేశ్) అంటూ సంబోధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే బీజింగ్ (చైనా), కెనడా, యూఏఈ వేదికలపైనా భారత్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. విదేశాల్లో దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడే మోదీ దేశంలో మాత్రం దేశం కోసం, ధర్మం కోసం అంటూ ఫోజులు పెడుతున్నారని విమర్శించారు. పైగా రాహుల్ గాంధీ లండన్ లో అనని మాటలను అంటగడుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ పై అడుగడుగునా అపనిందలు వేస్తూ ప్రధాన ప్రతిపక్ష నేతను ప్రధాని మోదీ అవమానపరుస్తున్నారని తెలిపారు. చివరకు పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయించి, పార్లమెంటు నుండి గెంటి వేశారని ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. రాహుల్ గాంధీని పార్లమెంటులో లేకుండా గెంటివేయడమంటే మోదీ తన నిరంకుశ వైఖరితో దేశ స్వాతంత్ర్య సమరయోధులను, అమర వీరులను అవమానపర్చడమే అవుతుందని పేర్కొన్నారు. క్రమంలో ప్రజలు, మేధావులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, కార్మికులు మోదీ ద్వంద్వ విధానాన్ని, నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ పిలుపునిచ్చారు.

ఉత్సాహంగా తైక్వాండో విద్యార్థుల బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ. తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా ఎల్లో బెల్టులు, 2 గ్రీన్ 11 బెల్టులు, గ్రీన్-1, రెండూ బెల్టులు, బ్లూ ఐదు బెల్టులు, బ్లూ -1 ఐదు బెల్టులు, రెడ్ ఐదు బెల్టులు సాధించినట్లు తెలిపారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా తైక్వాండో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో సంఘం కోశాధికారి ప్రవీణ్ కుమార్, సీనియర్ తైక్వాండో కోచ్ శంకర్, రాజు, వేంకటేశ్, లయ, వీణ పాల్గొన్నారు.



అందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుంది : మంత్రి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

బీఆర్ఎస్ అందరికీ అండగా ఉంటామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు బోయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు సలీం, మహమ్మద్ సాదిక్, మహమ్మద్ జహెద్ గార్ల ఆధ్వర్యంలో వచ్చిన సుమారు 100 మందికి పైగా కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి స్వాగతించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎండి అక్బర్, ఎండి రెహమాన్, ఎండి సుల్తాన్, ఎండి జాంగిర్ హుస్సేన్, ఎండి కమర్,ఎండి షబ్బీర్, షఫీ,అమీర్,అఫ్రోజ్, సుల్తాన్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండి అజ్జు,ఎండి ఆకీల్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్, ఎండి షకిల్ అహ్మద్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి జాంగిర్ భాష కోశాధికారి , హఫీజ్ వైస్ ప్రెసిడెంట్, జమీల్ అహ్మద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, అబ్దుల్ రహీమ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్, జహంగీర్ బాబా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



సర్పంచులకు మంత్రి అభినందనలు

మహబూబ్ నగర్ : ప్రభుత్వ నిబంధనలతో చే తప్పకుండా పాటించి అభివృద్ధి సాధించి అవార్డు తీసుకుంటున్న కొనగట్టుపల్లి సర్పంచును రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో గల తన కార్యాలయంలో మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం కోనగట్టుపల్లి గ్రామం 100శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, హరితహారం లో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడంలో, నిత్యం చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించారని గుర్తుచేశారు. రాష్ట్రస్థాయిలో సామాజిక భద్రత అంశంలో రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికై రాష్ట్రస్థాయి అవార్డు సాధించిడానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్ మానస బసిరెడ్డి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు శ్రీనివాస్,జనార్ధన్, లక్ష్మణ్, దేవేందర్, చెన్నయ్య, బాలకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, బాలరాజులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండలం జెడ్పీటీసీ విజయ నిర్మల రమణారెడ్డి, ఎంపీపీ బాలరాజు ముదిరాజ్, వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ నాయక్, ఎంపీటీసీ చెన్నయ్య, కోనగట్టుపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్మయ్య, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, ఎంపీడీవో ధనంజయ్, బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు జనార్ధన్ పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని కాపాడాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

రాజ్యాంగాన్ని కాపాడాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు అన్నారు. మండల పరిధిలోని నాగసాల గ్రామంలో ఆదివారం మాణిక్యం రాజు, జండా ఊపి ప్రారంభించారు. కిష్టంపల్లి, బూరుగుపల్లి,ఆలూరు,జడ్చర్ల పాత బజార్‌లో పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను పునఃస్కరించుకొని రాజ్యాంగం, రిజర్వేషన్లు. ప్రభుత్వ రంగ సంస్థల,ను కాపాడుకుందామన్నారు. నేడు భారత రాజ్యాంగం పెను ప్రమాదంలోకి నెట్టబడుతున్నదని స్వాతంత్ర పోరాటంలో లేనివారు మన ధర్మ శాస్త్రం ఉండగా రాజ్యాంగం దండగ పనికిరాదని రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వారే నేడు దేశాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. ఇది దళిత గిరిజన మహిళ ,బడుగు బలహీన వర్గాల ఆర్థిక ,సామాజిక అస్తిత్వానికి సవాలుగా పరిణమిస్తున్నది నేటి పాలకులు మన ధర్మ వారసులు ఈ మను ధర్మము, దళిత గిరిజన మహిళ బలహీన వర్గాలకు విద్యాభూమి, ఆస్తి, పరిపాలన హక్కులను నిరాకరించిందన్నారు. వేల సంవత్సరాలుగా అంటరానివారుగా వెట్టిచాకిరి చేయిం చుకుని బానిసలుగా తయారు చేసిం దన్నారు. ప్రజలను చైతన్యం చేయాడానికి జడ్చర్ల మండలం, మిడ్జిల్ ,బాలానగర్ ,రాజాపూర్ ,మండలాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేసే దానికోసమే బైక్ యాత్ర ప్రారంభించామన్నారు.కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి, శంకర్ ,టౌన్ కార్యదర్శి ,నాగరాజు, జిల్లా కమిటీ సభ్యురాలు, లక్ష్మీదేవి, నాయకులు పి జగన్, సీఐటీయూ నాయకులు, సత్తయ్య, ఎండి మున్నా సాయిలు, బాల్ చెన్నయ్య ,రమేష్,సాయికుమార్, పరుశురాం, రామాంజనేయులు, శంకర్,రఘు ,నర్సింలు, పాల్గొన్నారు.



'జర్నలిస్టలందరికీ ఓకే చోట డబుల్‌బెడ్రూం ఇవ్వాలి'

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జర్నలిస్టులందరికీ ఓకే చోట డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జిల్లా కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మీడియా తో మాట్లాడుతు మంత్రి శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్టు లందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని జర్నలిస్టల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించి చెప్పడం స్వాగతిస్తున్నామన్నారు. ఐతే మంత్రికి చిన్న విన్నపం చేస్తున్నామని మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు ఉన్న శ్రీమంతులకు కాకుండా నిరూపేద జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించి పట్టాలివ్వాలన్నారు. అలాగే ఏకకాలంలో అందరు జర్నలిస్టులకి ఒకే సారి ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. చాలా మంది నిరుపేద జర్నలిస్టులు అద్దె ఇంట్లో ఉండి నెల నెలా కిరాయి కట్టలేని దుర్భర జీవితం కొనసాగిస్తున్నారని తెలిపారు. చాల మంది దూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులుగా పని చేస్తున్నారని, వారికీ కూడా ఇల్లు మంజూరు చేయాలని కొరారు.



6న ముస్లిం జర్నలిస్ట్ సోదరులకు టీడబ్ల్యూజేఎఫ్ ఇఫ్తార్ విందు

మహబూబ్‌నగర్ పట్టణంలో వర్కింగ్ జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో ఛానల్‌లలో పనిచేస్తున్న ముస్లిం జర్నలిస్టు సోదరు లందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఇఫ్తార్ విందు ఇస్తున్నామని, ఈ ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పస్పుల శ్రీనివాస్, ఎస్ఎస్ జంగీ, జిల్లా నాయకులు షమ్యుల్ సుందర్, బాలు, రామకృష్ణ, రవి,ఆనంద్, రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీర వనిత ఇందిరాగాంధీ : ఎమ్మెల్యే సీతక్క

ఆత్మకూర్ : ఇందిరాగాంధీ వీరవనితా అని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో సాయంత్రం గాంధీ చౌక్‌లో రేచింతలలో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ సందర్భంగా వెళ్తూ.. కొద్దిసేపు ఆగి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపద ఆదా ని అంబానీలకు దోచిపెడుతుందని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వీరి ఆదాయా ఆస్తులు 15 వేల కోట్లు , ప్రస్తుతం ఆయన ప్రపం చంలో 15 లక్షల కోట్లకు ఎదిగినారని విమ ర్శించారు. ఈ విషయం రాహుల్ గాంధీ అడిగినందుకు పార్లమెంటుకు అనర్హుడిగా చేశారన్న విషయం ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి , నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

పైపులైన్ మరమ్మతులు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ ఆరో వార్డు లోని నీటి సరఫరా పైపులలో ప్లాస్టిక్ కవర్లో చెత్త పేరుకుపోయి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో కాలనీ ప్రజలు శనివారం రోడ్డు పైకి వచ్చి కొంతసేపు రోడ్డుపై బైటాయించారు. పాలకవర్గం, వార్డు కౌన్సిలర్లు సమస్యా పరిష్కరిస్తామని తెలిపారు. దీంతో కాలనీ వా సులు వెనుదిరిగారు ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం ఉదయం పైప్‌లైన్‌లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తొలగించి శుభ్రం చేసి మర మ్మతులు చేశారు. కాలనీలోని బోర్ నుంచి ప్రత్యేక మోటర్ బిగించి కాలనీకి నీటి సరఫరా జరిగేటట్లు చేశారు. ఇందుకు కాలనీవాసులు మున్సిపల్ , వార్డు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

వీపనగండ్ల : పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమై ఈ నెల11వ తేదీతో ముగుస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని ఆ గ్రామాల్లోని ఎనిమిది జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. వీపనగళ్లలోని జెడ్పీహెచ్ఎస్ ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని కోరారు. పరీక్ష రాసే విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీపనగండ్ల ఎస్ఐ రామన్ గౌడ్ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు చర్యలు చేపట్టినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



కొత్తకోట : బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం తథ్యం అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జోష్యం చెప్పారు. ఆదివారం మదనపురం మండలం బీఆరెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ శాఖమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని దోచుకొని ఈ ప్రాంత ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న రాక్ష సులైన ఆంధ్ర పాలకులను తరిమికొట్టిన ఘనత మన ముఖ్య మంత్రి కేసీఆర్‌కి దక్కిందన్నారు. అలాంటి వారిని ఎదుర్కొన్న మనం ఓట్ల కోసం పిచ్చికూతలు కూస్తున్న ప్రతి పక్ష నాయకులను ఎదుర్కోవడం ఓ లెక్క కాదన్నారు. ఆంధ్ర పాలకుల పరిపాలనలో ఎడారిగా మారిన తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం నింపిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వాని దేనన్నారు. రైతుబంధుతో రైతులకు ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. పక్క రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ ముఖ్య మంత్రి రైతులకు ఉచిత కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 1000 పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్య మైన విద్య అందిస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో 47 వేల మందికి పింఛను ఇస్తూ, 11 వేల మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే ఆల మంత్రులతో పోటీ పడుతున్నారని అన్నారు. మీ వెన్నంటి ఉన్న తమను మూడోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అంతకుముందు మదనపురం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు తమ కు టుంబ సభ్యులతో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సహపంక్తి భోజనం (వనభోజనం)లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు వారితో కలిసి భోజనం చేశారు.మదనపురం మండలంలోని 6000 మంది బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మదనపురం మండలం లోని చౌరస్తా నుంచి మార్కెట్ యార్డ్ వరకు వరకు ర్యాలీగా బీఆర్ఎస్ శ్రేణులు బయల్దేరారు.

మీ ఆశీర్వాదం ఉండాలే.. ఎమ్మెల్యే ఆల

వచ్చే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదం ఉండాలని ఈ సారి గతంలో కంటే రెండింతల మెజార్టీ ఇవ్వాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత బస్టాండు ఆవరణలో సీసీ రోడ్డు వేయించా, రోడ్లను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేశామని, మేము చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని మరోసారి నన్ను ఆశీర్వదిస్తూ గెలిపించా లన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య, ఎంపీపీ పద్మావతమ్మ, సర్పంచ్ రాంనారాయణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, రవీందర్ రెడ్డి, టీసీ నాగన్న, గోపిస్వామి, చంద్ పాషా, ప్రవీణ్ కుమార్ రెడ్డి,శరత్ కుమార్ రెడ్డి, హనుమాన్ రావు, వాసు రెడ్డి, తిరుపతి, రాజ్ కుమార్, సురేందర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పామపురం సింగిల్ విం డో అధ్యక్షుడు వాసుదేవరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆదివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలీల సమావేశం, న్యూ బస్టాండ్ ఆటో వర్కర్స్ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ ఉద్దేశాలను వివరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఈ నెల5న చలోఢిల్లీ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలి పారు. కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు దేశాన్ని దోచి పెడుతూ కార్మికులు రైతులు కూలీలు ప్రజలకు భారలు వేస్తుందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ టాక్స్ రూ.12 లక్షల కోట్లు మాఫీ చేశారని, ఇటీవల కేంద్ర బడ్జెట్లో ఎన్ పి ఏ పేరుతో రా నీ బాకాయిల కింద రూ.12 లక్షల కోట్లు ధనవంతులకు మాఫీ చేశారని విమర్శించారు. కానీ సామాన్య ప్రజలకు ధరలుపెంచి జీఎస్టీ పేరుతో భారం పెంచారన్నారు . డీజిల్, పెట్రోల్, గ్యాస్ సిలిండర్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయని, కానీ కనీస వేతనం కింది తరగతి కార్మికుడికి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గవర్నమెంట్ రోజు కూలి రూ.17 8లు నిర్ణయించడం సరైంది కాదని అ న్నారు. 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని రద్దుచేసి నాలుగు లేబర్ కో డ్ లు గా మార్చాలని ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు రైతులు కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నంది మల్ల రాములు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలీ అధ్యక్షుడు రాములు, కార్యదర్శి ముంత రాములు న్యూ బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంధం రాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ బైక్ యాత్ర .. వాల్‌పోస్టర్ల విడుదల



ఆత్మకూర్ : అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయాలని అమరచింత లో ఆదివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు .ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి 30 వరకు రాజ్యాంగం రిజర్వేషన్లు కూడా ప్రభుత్వ రంగ పరిరక్షణకై జిల్లా వ్యాప్తంగా బైక్ యాత్రలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 5న జరిగే జగ్జీవన్‌రాం జయంతి, ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలేజయంతి, 14న అంబేద్కర్ జయంతిలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సాధన , జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు. దళితులకు నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సాధన , కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ.50 వేల నుంచి రెండు లక్షల వరకు ఆర్థిక సహాయం పెంపు, దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు, ఇలాంటి పలు ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని గుర్తు చేశారు .పూలే ,అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయ సాధనలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ బైక్ యాత్రలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎస్ విజయ్, ఎస్.భక్తరాజు,ఎస్.సి.అరుణ్, ఎస్.విజయ్ కుమార్, ఎస్ రాజు జే.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని పోస్టాఫీస్..!



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలోని పోస్ట్ ఆఫీస్ సంవత్సర కిందట శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. దీంతో ఖాళీ చేసి పడగొట్టడం జరిగింది. ప్రస్తుతం సాయి ఫంక్షన్ హాల్ పక్కకు మార్చి కొనసాగిస్తున్నారు. అయితే నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయినా, నిర్మాణ ప్రక్రియ పూర్తయినప్పటీ ప్రారంభించడం లేదు. దీంతో ప్రజలకు సేవలు పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధించి అధికారులు త్వరగా ప్రారంభించి సేవలు కొనసాగించాలని పట్టణ, పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం..

"ప్రస్తుతం నిర్మాణ ప్రక్రియ పూర్తయింది. ఉన్నత అధికారుల నుంచి తమకు ప్రారంభానికి అనుమతి రావాల్సి ఉంది. ఇంకా కాంట్రాక్టర్ ఆధీనం లోకి ఉంది మాకు అప్పజెప్ప లేదు. త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.".

- ప్రతాప్, బ్రాంచ్ పోస్టమెన్, ఆత్మకూరు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వడ్డే శంకరయ్య భార్య శనివారం మృతి చెందింది. వీరి కుటుంబం చాలా పేదవారు. ఈ విషయం స్థానికులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన అధ్యక్షులు దహన సంస్కారాల నిమిత్తం ఐదువేల ఆర్థిక సహాయం శంకరయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా పట్టణవాసులు అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ను అభినందించారు.

ఇంటింటికీ వాల్ పోస్టర్ల విడుదల

ధరూర్ :జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జోగులంబా గద్వాల జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కబీర్ దాస్ నర్సింహులు ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంజయ్ గణతేలి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి, బీజేపీ ఓబీసీ మోర్చా జోగులంబా గద్వాల జిల్లా ఇంచార్జ్ చింతల సురేందర్ యాదవ్ చేతుల మీదుగా పల్లెపల్లెకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ కార్యక్రమనికి సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చే శారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్,బీజేపీ గద్వాల అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు, బీజేపీ గద్వాల పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, బీజేవైయం జిల్లా అధ్యక్షులు మిర్జాపూర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవ తెలంగాణ - వనపర్తి

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐ.డీ. ఓ. సీ. కార్యాల యంలో సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధం తిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా కలెక్టర్ హాజరై సర్దార్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ బహుజనుల ఆరాధ్య దైవం అనాటి నిరంకుశ రాజరి కపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి న చక్రవర్తి అని పేర్కొన్నారు. గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో దాదాపు 32 కోటలను జయించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను అధికారి కం గా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా గౌడ కులస్తులను గుర్తించి వారికి మద్యం షాపులలో రిజర్వేషన్ కల్పించి ఉపాధి కల్పించిందని, అంతేగాక ఇతర సంక్షేమ కార్యక్రమాలను వారికి అందించి ఆర్థికంగా ఆదుకుం టున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్,గౌడ కులస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు సర్వాయి పాపన్న

కొత్తకోట : పట్టణకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహి ంచారు. భారత మాత ముద్దు బిడ్డగా, తెలుగు తొలి బహు జన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి, ఏడున్నర నెలల పాటు గోల్కొండను ఏలిన పో రాట యోధుడు సర్వాయి పాపన్న అని గౌడ సంఘం నాయ కులు కొనియాడారు. అంతే కాకుండా ప్రపంచ ప్రసిద్ధి గాం చిన లండన్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న మహా రాజ్ చరిత్రపై అధ్యయం చేయించి పుస్తకాలను ముద్రిం చిందని పేర్కొన్నారు. సర్దార్ పాపన్న ముఖ చిత్రంతో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ రెండు పుస్తకాలలో ది న్యూ కేం బ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా, ది సోషల్ హిస్టరీ ఆఫ్ ది డె క్కన్ చరిత్రను ముద్రించినట్లు వివరించారు. బ్రిటిష్ ప్రభు త్వం లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో స ర్దార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయ కులు జనార్దన్‌గౌడ్, శ్యామ్‌సుందర్‌గౌడ్, తిరుపతయ్య గౌడ్, రాచాల హరిగౌడ్, రవీందర్‌గౌడ్, రాఘవేం దర్ గౌడ్, సురేష్‌గౌడ్, లచ్చ గౌడ్, దేవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ గౌడ్, బీసీసంఘం నాయ కులు బాల రాజుగౌడ్, భీమన్న నాయుడు, అంజన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి..

పెబ్బేరు : సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించారు. స్థానిక సుభాష్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్ర స్వామితో పాటు గౌడ సంఘం నాయకులు నివాళులర్పిం చి ఆయన చేసిన సేవలను కొనియా డారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నేడు ఎమ్మెల్యే రాక..

ఆత్మకూరు : "మన ఊరు మనబడి" కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్, మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఘనంగా మట్టలాదివారం



కొత్తకోట : మట్టలదివారం సందర్భంగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో బేతేస్తా ప్రార్థన మందిరం సభ్యులు ఊరేగింపు నిర్వహించారు. ఈతకమ్మలు, కొబ్బరి మట్టలు చేత పట్టుకొని గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ జేజేలు కొట్టారు. క్రైస్తవులు భక్తి పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సువార్తను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శాస్త్రి, సభ్యులు ప్రభుదాస్, మిక్సన్, ధనుష్, పెద్ద కుర్మయ్య చిరంజీవి, దానియేలు, మోహన్ పాల్గొన్నారు.

గుండెపోటుతో.. బీఆర్ఎస్ కార్యకర్త మృతి

పెబ్బేరు : మండలంలోని వైశాఖాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త విష్ణు నాయుడు వయస్సు (35) మృతి చెందారు. ఆయనకు భార్య సంధ్యతో పాటు ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు.. ఆదివారం విష్ణు నాయుడు అంత్యక్రియలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్, శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, పెద్దింటి వెంకటేష్, సర్పంచ్ మేకల రవి కుమార్ యాదవ్, తోమా లపల్లే మధు, పెబ్బేరు సింగిల్ విండో వైస్ చైర్మన్ జక్కుల ఆంజనేయులులు ఆయనకు నివాళులర్పించారు.మంత్రి రెండు రోజుల తర్వాత కుటుంబాన్ని పరామర్శిస్తారని, భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థి స్తూ బాధిత కుటుంబానికి మంత్రి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక మంలో టీఆర్ఎస్ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేస్తాం : కలెక్టర్

ధరూర్ : రెండు పడక గదులకోసం వచ్చిన దరకస్తులను రీ వెరిఫికేషన్ చేసి లబ్ధిదారుల ఎంపికలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలోని ఒకటో వార్డు నది అగ్రహారం ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ల కు వచ్చిన దరకాస్తులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రీ వెరిఫికేషన్ విచారణలో కలెక్టర్ పాల్గొని తనిఖీ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి నష్టం జరగకుండా జిల్లా అధికారులు ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు గద్వాల్ తాహసీల్దార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ సారు.. కబ్జాదారుల నుంచి చెరువును కాపాడండి

- ఆయకట్టురైతుల మొర



పానగల్ : మండలంలోని తెల్ల రాళ్లపల్లి తండాలోని బస్టాండ్ దగ్గరున్న గోరకుంట చెరువు సర్వేనెంబర్305లో ఈ చెరువు కింద దాదాపు 70 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. కబ్జాదారులు ఆక్రమించుకోవడానికి చెరువును పూడ్చ డానికి మట్టి తరలిస్తున్నారని ఆయకట్టురైతులు పేర్కొంటున్నారు. ఆ చెరువులో షాపులు నిర్మాణం చేయడానికి కొంతమంది పూనుకుంటున్నారని, తమ చెరువు కబ్జాకు గురయితే ఆయకట్టు చేసుకోవడం కష్టంగా మారుతోంది. చెరువును పొడుస్తే చెరువు కిందున్న భూములు సాగుకు నోచుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయకట్టు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారుల నుంచి చెరువును కాపాడాలని ఆయకట్టురైతులు గత రెండు సంవత్సరాల కిందట నుంచి జిల్లా కలెక్టర్‌కి, తాహసీల్దార్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయకట్టురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్చి 20 తేదీ నుంచి చెరువులో మట్టి పోస్తున్న కబ్జాదారుని రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని, కబ్జాదారులపై ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదని వాపోయారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి చెరువుకబ్జా చేస్తున్న కబ్జాదారులపై చర్య తీసుకొని చెరువును కాపాడాలని చెరువు కింది ఆయకట్టుదారులు కోరుతున్నారు.

ఈతకని వెళ్లి బావిలో తండ్రి, కూతురు మృతి

మల్దకల్: ఈతకోసం వెళ్లి బావిలో తండ్రి,కుమార్తెలు మృతి చెందిన సంఘటన మండంలోని విఠలాపూరంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అయిజ పట్టణానికి చెందిన రాముడు(40) ఇటీవల విఠలాపూరంలోని మామిడితోటలో గాసం నిమిత్తం చేరాడు.. ఆదివా రం కావడంతో కూతురు వెన్నెల(7), కొడుకు సంతోష్‌లతో కలిసి ఈత నేర్పించడానికని సమీపంలోని బావికి వెళ్లారు.. కాగా కొడుకు సంతోష్‌ను బావి గడ్డమీద వదలి కూతురును బావిలోకి దించి ఈత కొట్టిస్తున్న ప్రయత్నంలో కూతురు తండ్రి గొంతు పట్టుకొగా తండ్రి, కూతురు ఇద్దరు గల్లంతైయ్యారు. గడ్డమీదున్న బాబు కేకలు పెట్టడంతో స్థానికులు గమ నించి బావిలో గాలింపు చర్యలు చేపట్టారు.. కాని బావిలో నీరు ఎక్కువుండటంతో వెతకడం సాధ్యంకకా మోటర్లు పెట్టి నీటిని బయటకు పంపి మృతదేహాలను బయటికి తీశారు.

విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ

ధరూర్ : బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ కొరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313 వ వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వం చేపట్టగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ , మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీధర్‌గౌడ్ , గౌడ సంఘం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఎంతో వీరోచిత పోరాటం చేసి బహుజనులకు అండగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ రమేష్ బాబు, డీపీఆర్ఓ చెన్నమ్మ ఏట యాదగిరి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ఊట్కూర్ : పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహణ బడి పట్ల నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంపుదిస్తుందని ప్రభుత్వ బడుల్లో విద్యా పరంగా పిల్లల్లో వికాసం సర్వతోముఖాభివృద్ధి కోసం కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. మండలంలోని అవుసలోని పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి డాక్యుమెంటరీ రూపంలో తయారు చేసుకొని గ్రామస్తులకు చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు , ఎంపీటీసీ భీమమ్మ ,ఎస్ఎంసీ చైర్మన్ ఆనంద్ కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్, వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం లక్ష్మారెడ్డి, గోపాల్ ,నాగం, శేఖర్ రెడ్డి, బన్నీష్ కాసిం భాస్కర్, స్వరూప, వెంకటమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మల్దకల్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అత్యవసర చికిత్స నిమిత్తం ఉజ లెటర్‌లను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, రాష్ట్ర కంజుమర్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప చేతుల మీదుగా కృష్ణ, గద్దయ్య పాల్వాయి గ్రామం మల్దకల్ మండలం (చికిత్స) నిమిత్తం 2,50,000/- రూపాయల చెక్కును %ఎ% జయన్న పెద్ద నాగన్న గౌడ్, మద్దెలబండ గ్రామం, మల్దకల్ మండలనికి (చికిత్స) నిమిత్తం 2,00,000 రూపాయల చెక్కును. పద్మమ్మ, వెంకటేశ్వర్లు %క్ష్మ/శీ% పాల్వాయి గ్రామం, మల్దకల్ మండలం (చికిత్స) నిమిత్తం 1,50,000/- రూపాయలు చెక్కును లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మల్దకల్ వైస్ ఎంపీపీ ఈరన్న, పాల్వాయి సర్పంచ్ శివరామి రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ భరత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెద్దకొత్తపల్లి : మండలంలోని ప్రభుత్వ కేజీ బీవీ, గురుకుల, చదువుకొని ఈనెల3వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయడానికి హాజరవుతున్నారని అందులో బాలురు 324 మంది బాలికలు, 223 మంది ఉన్నారని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్ పి హెచ్ ఎస్ నందు 220 మంది విద్యార్థిని విద్యార్థులు, ఆల్ సైన్స్ నందు 190 మంది విద్యార్థిని విద్యార్థులు అలాగే అక్షర స్కూల్ నందు 137మంది విద్యార్థిని విద్యార్థులు రాస్తున్నట్లు ఆయన తెలిపారు.

అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక

తెలకపల్లి :మండల కేంద్రంలోని యోగా భవనంలో ఆదివారం అంబేద్కర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ బీసీ నాయకులు గుండూర్ శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎత్తపు రవి, ఉపాధ్యక్షులుగా కొమ్ము అనిల్ కుమార్, గుండూరు అర్జున్, ప్రధాన కార్య దర్శిలుగా భారీగారి పరమేష్, భారీగారి భాస్కర్, దర్శనం సురేష్, కోశా ధికారిగా కటిక శ్రీను, ప్రచార కార్యదర్శిగా కొమ్ము రాకేష్,సాంస్కృతిక కార్యదర్శిగా ముకురాల మహేష్ గౌడ్, సలహాదారులుగా తుమ్మ మైకెల్, గుగ్గిళ్ల ప్రకాష్, బండారు సుధాకర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, స్థానిక ఎంపీటీసీ ఆర్ రమేష్, ఉపసర్పంచ్ కృష్ణయ్య, వార్డు సభ్యులు రామకృష్ణ పరమేష్ వివిధ పార్టీ నాయకులు, రెడ్డపాకుల శివశంకర్, సురేష్, లక్ష్మణ్, మల్లేష్ గౌడ్, సీనియర్ సంఘాల నాయకులు పరమేష్, రమేష్, రాజు, సాయి, రాజేష్, శ్రీకాంత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక పక్షపాతి బాలగోపాల్ రెడ్డి



మల్దకల్: జిల్లా కేంద్రంలోని భవన్‌లో ఆదివారం వివిధ కార్మిక, ప్రజా కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కే.శే. బాల గోపాల్‌రెడ్డి సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సా నుభూతి తెలిపారు. సంస్మరణ సభను ఉదేశించి మాట్లాడిన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంజిపేట రాజు.. కార్మిక పక్షపాతిగా అనునిత్యం కార్మికుల సమస్యల పట్ల ఉద్యమించిన బాలగోపాల్‌రెడ్డి మృతి కార్మిక లోకానికి తీరనిలోటని అన్నారు. ఆయన పోరాట పటిమ చిరస్మరణీయమని ఆయన ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక, కర్షక, ప్రజా, విద్యార్థి, అఖిలపక్ష పార్టీలు, ఉద్యోగ ఇతర సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ధరూర్ : జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ యందు వివిధ కార్మిక,ప్రజా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కేశేబాల గోపాల్ రెడ్డి సంతాప సభలో పాల్గొని బాల గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంస్మరణ సభ ను ఉదేశించి మాట్లాడిన ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు. కార్మిక పక్షపాతిగా అనునిత్యం కార్మికుల సమస్యల పట్ల ఉద్యమించిన బాల గోపాల్ రెడ్డి మృతి కార్మిక లోకానికి తీరనిలోటని అన్నారు. ఈ సభ కార్యక్రమంలో.. లివివిధ కార్మిక, కర్షక, ప్రజా, విద్యార్థి, అఖిలపక్ష పార్టీలు, ఉద్యోగ ఇతర సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

5న ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవం

ఊట్కూర్: మండల పరిధిలోని పగిడిమారిలో మారుతి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు, రథోత్సవం ఈనెల 5 నుంచి7వరకు కొనసాగుతు న్నాయని ఆలయ కమిటీచైర్మన్, కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాలు, రథోత్సవం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

12 రకాల సరుకులు పంపిణీ చేయాలి

నారాయణపేట టౌన్ : చౌకధర దుకాణాల ద్వారా బీదమధ్యతరగతి ప్రజలకు 12రకాల నిత్యవసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె. కాశీనాథ్, పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లోని భగత్‌సింగ్‌నగర్ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలోని భగత్‌సింగ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం 5 కేజీలు మాత్రమే బియ్యం పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు మొ త్తం 10 కేజీలు నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, ప్రతాప్, సౌజన్య, లక్ష్మీ, సలీం, మాధవి, చంద్రకళ, మంజుల, కోటకొండ ఎంపీటీసీ కే. సునీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ధరూర్ : కేటీదొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ రామకృష్ణ, ఆదివారం బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో కేటీదొడ్డి మండల ఆత్మీయ సమావేశంలో రామకృష్ణ కి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఎంపీపీ మనోరమ్మ జడ్పిటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీ రామకృష్ణ, మండల అధ్యక్షుడు ఉరుకుంద, రైతు బంధుసమితి అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, శేఖర్, మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ధరూర్ : కేటీదొడ్డి మండల పరిధిలోని కొండాపురంలో యశోద వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ యజమాని పవన్ ఎమ్మెల్యేను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీటీసీలు రాజశేఖర్, పద్మావెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండలం రైతుబంధు సమితి అధ్యక్షుడు హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, రాజేష్, జనార్ధన్‌రెడ్డి, ఈశ్వర్, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు

గట్టు : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఉన్న పదోతరగతి చదువుతున్న విద్యార్థులు మొత్తం 447మంది విద్యార్థులు ఉన్నారు. గట్టు మండలంలోని మొత్తం మూడు సెంటర్లు ఉన్నాయి. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 98మంది, విద్యార్థులు సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జెడ్పీపరిషత్ పాఠశాలలో పదోతరగతి పరీక్షకేంద్రంలో హాజరవుతారు. అదేవిధంగా మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి సెంటర్‌కి ఇందువాసి బాయిలగూడెం, మాచర్ల, చాగదోన గ్రామాల నుంచి పదోతరగతి పరీక్ష రాయడానికి మాచర్ల జెడ్పీపరిషత్ పాఠశాల సెంటర్‌కు హాజరవుతారని, కేజీ పాల్‌శర్మ జయశంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ చీఫ్ వ్యవహరిస్తారని ఎంఈవో కొండారెడ్డి తెలియజేశారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ధరూర్ :జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి లబ్ధిదారులు కృష్ణ గ్రామం చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయల చెక్కును జయన్నకు, పెద్ద నాగన్నగౌడ్ చికిత్స నిమిత్తం రూ. 20 వేల చెక్కును, పద్మ వెంకటేశ్వర్లు చికిత్స నిమిత్తం రూ. 15 వేల చెక్కును. చికిత్స నిమిత్తం రామాంజనేయులు చికిత్స నిమిత్తం రూ. లక్షా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, మల్దకల్ వైస్ ఎంపీపీ ఈరన్న, కౌన్సిలర్ శ్రీనివాసులు, పాల్వాయి సర్పంచ్ శివరామి రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ భరత్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

తిమ్మాజిపేట: మండలంలోని అమ్మపల్లి బుద్ధసముద్రం గ్రామలలో టీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం మాజీ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ పి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అన్నారు. ఈ నెల 5న మండల ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు ఈ సమావేశంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

చింతలపల్లి జగదీశ్వరరావు ఆదేశానుసారం తెలంగాణ కాంగ్రెస్ గాంధీ భవన్ లో ఆదివారం పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడిగా దూదేకుల సయ్యద్‌కి స్టేట్ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్దుల్ సోహెల్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందించారు. కొల్లాపూర్ తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాల పీరు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మండల మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖాజా మహమ్మద్, మం డల మైనార్టీ జనరల్ సెక్రటరీగా ఎండీ మునీర్ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. స్టేట్ కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీలు సిరాజుద్దీన్, ఖాదర్‌పాషా, కొల్లాపూర్ కాంగ్రెస్ తాలూకా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ బాల పీరు, కొల్లాపూర్ తాలూకా కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎండీ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



కందనూలు: కలెక్టరేట్ కార్యాలయంలో బీసీసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి మున్సిపల్‌చైర్మన్ కల్పనభాస్కర్, సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల జీవిత చరిత్రను భావి తరాలకు అందించి వారు సమాజ సేవకు చేసిన సేవలను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖఅధికారి అనిల్‌ప్రకాష్, సంఘం నాయకులు తదితరులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మోతిలాల్ సర్దార్ పాపన్న ఆశయ సాధనకు కృషిచేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా జైగౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వ వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డకాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కల్పన గౌడ్‌హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జైగౌడ ఉద్యమ సంఘం మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ మాట్లాడుతూ సమాజంలో సర్వాయి పాపన్న గౌడ్ ధైర్య సేవా తత్వాలను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి సూర్య, సురేష్‌గౌడ్, తాలూకా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: బహుజనులందరినీ ఏకం చేసి బహుజన రాజ్యస్థాపనకోసం పోరాడి బహుజన రాజ్యాన్ని స్థాపించి ప్రాణాలర్పించిన మహావీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సర్దార్ పాపన్న విగ్రహానికి ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, కొత్తపేట సింగిల్‌విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, కౌండిన్య ధళం పెద్దకొత్తపల్లి కమిటీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, కట్ట రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు ప్రసాద్‌గౌడ్, ఉదయ్ కుమార్‌గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రామస్వామి గౌడ్, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం, వెన్న చర్ల ఎంపీటీసీ రవికుమార్, లింగస్వామిగౌడ్, రామస్వామిగౌడ్, శివశంకర్‌గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..

ఢిల్లీ బయలుదేరిన సీఐటీయూ నాయకులు



నారాయణపేట టౌన్ : కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగు మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీకి పేట జిల్లా నుంచి 50మంది ఉద్యోగ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం, కో-కన్వీనర్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నింటిని యజమానులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం మార్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే 4 కార్మిక కోడ్లను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని, సంవత్సరంలో 200 దినాలు పని కల్పించి రోజు కూలి 600రూపాయలు చెల్లించాలన్నారు. తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీలో జరిగే భారీ ర్యాలీలో పాల్గొన నున్నట్లు తెలిపారు. ఢిల్లీ బయలుదేరిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, రవి, మున్సిపల్ యూనియన్ జిల్లా కో-శాధికారి సాయిలు, అంగన్వాడీ యూనియన్ నాయకులు శివకుమారి, అయోష, మమతా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కనకప్ప, ఆంజనేయులుతో పాటు 50మంది బయలుదేరి వెళ్లారు.

నిఖితది ముమ్మాటికీ హత్యే..!

• ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



కందనూలు: మన్ననూర్ గురుకుల విద్యార్థి నిఖితది ముమ్మటికి హత్యే అని నిందితులకు సహకరించిన అందరికీ ప్రజాకోర్టులో శిక్ష తప్పదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. విద్యార్థి నిఖిత మృతికి కారకులకు శిక్ష పడేంత వరకు పోరాటాని కొనసాగిస్తామని అన్నారు. నిఖిత మృతిపై నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు.. నిఖిత మృతికి కారకులకు అధికారపార్టీ నేతల అండ దండలు ఉన్నాయనీ వారి ఒత్తిడితోనే అర్ధరాత్రి డాక్టర్ పోలీసుల సహాయంతో పోస్టుమార్టం నిర్వహించారన్నారు. హత్యచేసిన వారే పోలీసులసహాయంతో ఆత్మహత్యగా చిత్రీకరించారనీ ఆధారాలు లభించాయని తెలిపారు. పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు మధ్య క్లాస్‌రూంలో జరిగిన వ్యవహారం చూసినందుకే నిఖితను కొట్టి చంపారన్నారు. కారకులకు శిక్షపడేంత వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని, నిఖిత మృతిపై పోరాటానికి భవిష్యత్ కార్యాచరణ రేపు ప్రకటిస్తామని తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వాలి: ఎంపీటీసీ

పెద్దకొత్తపల్లి : చిన్నపిల్లలకు, గర్భిణులకు చిరుధాన్యాలతో కూడిన పౌష్టికా హారాన్ని ఇవ్వాలని ఎంపీటీసీ రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెన్నపురావుపల్లిలోని పౌష్టికాహార మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం అంగన్వాడీకేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తుందని దీంతోపాటు చిరుధాన్యాలను అందిస్తుందని చిరుధాన్యాలతో ఆడపిల్లలకు బలాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తున్నాయన్నారు. అంగన్వాడీ టీచర్లు విద్యావతి, భారతి ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ డప్పు స్వామికి శ్రీమతి సువర్ణకు అవార్డు

కోడేరు: హైదరాబాద్‌లో త్యాగరాజ గానసభ ఆవరణలో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో ఉగాది మహానంది జాతీయ పురస్కారాల సంద ర్భంగా కళారంగ సేవలో, సామాజికసేవలో వివిధ సామాజిక కార్యక్ర మాలు చేసి నందుకుగాను డాక్టర్ డప్పుస్వామినీ, శ్రీమతి సువర్ణను సన్మానించి మహా నంది జాతీయ అవార్డు ప్రదానోత్సవం చేశారు. దైవజ్ఞశర్మ, పోలోజ్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అపదలో అండగా ఐక్యత ఫౌండేషన్..

వెల్దండ: మండలంలోని శంకర్‌కొండ తండాకు చెందిన ఇస్లావత్ మాస్యా గత కొన్ని కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రి వైద్యుల సలహా ప్రకారం వ్యాధిగ్రస్తుడికి వెంబడే డయాలసిస్‌కి సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టకపోతే ప్రాణాపాయ స్థితిలో వెళ్లే ప్రమాదం ఉందని తండా యువకుల, స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10 వేలు సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవన్, రాజు, రాములు, గోపి, రవీంద, రవి,శుక్య అంజ్యా, దంజ్యా, మల్యా, శ్రీను, గోపాల్, ఈశ్వర్ శ్యామ్, శంకర్, బొడ్యా పాల్గొన్నారు.



ఎంపీవో బ్రహ్మచారికి జాతీయ మహానంది పురస్కారం



తిమ్మాజీపేట: మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న బ్రహ్మచారికి జాతీయ మహానంది పురస్కారం దక్కింది తెలుగు వెలుగు జాతీయ మహానంది పురస్కారాల ప్రధాన ఉత్సవాల్లో ఆదివారం త్యాగరాయ గాన సభ హైదరాబాదులో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంఎస్ బ్రహ్మచారి నాటక సేవా రంగంలో చేస్తున్న కృషికి గాను అలాగే గ్రామానికి చెందిన సుమలత సామాజిక సేవ రంగంలో కృషి చేస్తున్నందుకు గాను జాతీయ మహానంది పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డులను సంస్థ జ్ఞానవికాస భారతి అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గోపాలచారి ప్రధాన కార్యదర్శి సుధారాణి వారిచేతుల మీదుగా అందుకున్నారు. జాతీయ మహానంది పురస్కారాలు అందుకున్నందుగాను వీరిని పలువురు అభినందించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

నర్వ: మండలంలోని రాయికోడ్‌లో మతసామరస్యం వెల్లివిరిసింది. ఆదివారం పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు స్థానిక మసీదు ప్రాంగణంలో ఇఫ్తార్‌విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. పవిత్రరంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ- ముస్లింల మధ్యసోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. 30రోజులపాటు కఠినమైన ఉపవాసలు దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నర్వ: రాయికోడ్‌లో 11న ఏర్పాటు చేయనున్న మహాత్ములు సావిత్రిబాయి పూలే జ్యోతిరా వు పూలే విగ్రహ నిర్మాణ కమిటీసభ్యులు ఆదివారం ఎంపీపీ జయరాములు, గ్రామ సర్పం చ్ సుశీల శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కలిసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మహాత్ముల విగ్రహాల ప్రారంభో త్సవానికి 11న తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించాలని ఆహ్వానించి నట్లు పేర్కొ న్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి 11న సాయంత్రం సమయా న్ని కేటాయిస్తానని చెప్పడం జరిగిందన్నారు. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగామండలం రాయికోడ్, గ్రామ రైతులు యాసంగి పంటకు నీళ్లు అందక పొలాలు ఎండి పోతున్నాయని ఆదివారం ఎమ్మెల్యేచిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే తక్షణమే ఇరిగేషన్ ఎస్ఈ,ఇతర అధికారులతో ఫోన్ లో మాట్లాడి జూరాల బ్యాక్ వాటర్ నుంచి భూత్పూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయా లని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నీటి విడుదల వలన రాయికోడ్, సీపూర్, కాల్వాల్ తదితర గ్రామాల కాల్వల కింద ఉన్న పంటలకు నీరు అందుతుందని, రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ తాయన్న గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎన్ వెంకటేష్, రాజశేఖర్, కమిటీ నిర్మాణ సభ్యులు ఉప్పరి రవికుమార్, శంకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగల అభివృద్ధి కోసం ఐక్యతతో పనిచేద్దాం..



వెల్దండ: మండలంలో మాదిగల అభివృద్ధి కోసం ఐక్యతతో పనిచేద్దామని మాదిగల ఐక్య వేదిక కార్యనిర్వహక సభ్యులు, మాజీ ఎంపీపీ పకాడి జయ ప్రకాష్, నక్కరకంటి శ్రీనివాసులు, దార్ల కుమార్, మాదిగల ఐక్య వేదిక అధ్యక్షుడు మీసాల అంజయ్య పిలుపునిచ్చారు. అదివారం మండల కేంద్రంలో మండల మాదిగల ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని కార్యనిర్వహక కమిటీ సభ్యులు శాల్వా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా జయప్రకాష్, నక్కరకంటి శ్రీనివాస్, దార్లకుమార్ మాట్లాడుతూ.. మండ లంలో ప్రతి గ్రామంలో రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధిరంగాలలో అభివృద్ధి చెందే దిశగా ఒక నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకుని మాదిగల ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని వారు సూచించారు. మాదిగ ఐక్యవేదిక నాయకులు తాండ్ర జంగయ్య, గుద్దటి ప్రభాకర్, సోమయ్య, దుబ్బ నాగేష్, పుల్లయ్య, తక్కళ్లపల్లి శేఖర్, తలారి జంగయ్య, మల్లేష్, కొప్పు అంజయ్య, సామెల్, గున్నేల శ్రీను, జగదీశ్వర్, వెంకటయ్య, పోలే అశోక్, శశి, కొమ్ము అంజయ్య, రామ స్వామి, ఎర్ర శ్రీను, దాసరి రామ్, చంద్ర శేఖర్, భాస్కర్, జగన్, పెద్దయ్య, లింగం పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

• ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



వంగూరు: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ప్రతి ఒక్క ఉద్యమ కారుడుడిని గుర్తించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, ఎమ్మెలల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వైపీ ఫంక్షన్‌హాల్లో వారు ప్రసంగించారు. దేశ ప్రధానిగా మోదీకి ప్రజలు అవకాశం ఇస్తే మోదీ చాయ్ లెక్కన దేశాన్ని అమ్మేస్తున్నడాని విమర్శించారు. ప్రధానమంత్రికి రైతులు అంటే ఇష్టం లేదని అధిక ధనవంతులకు వత్తాసు పలుకుతూ పేదోళ్లను దోచి పెద్దలకు పెడుతున్నడాని మండి పడ్డారు. అచ్చంపేట పట్టణంలో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటుచేశానని ఆయన అన్నారు. అదేవిధంగా అతి త్వరలో సీఎం కేసీఆర్ అచ్చంపేట నియోజకవర్గనికి ఆహ్వానించి వంద ప డకల ఆస్పత్రిని ప్రారంభించడంతోపాటు, రాయలగండి ఉమామహేశ్వర లి ఫ్ట్ ఇరిగేషన్‌ను శంకుస్థాపన కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న 30వేల ఎకరాలకు మీరు అందించా మన్నారు. మండల టీఆర్ఎస్ శ్రేణులు అందరి కీ కృతజ్ఞతలు తెలిపారు .

విగ్రహావిష్కరణకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నర్వ: ఆత్మకూరు మండలం రేచింతలలో ఏర్పాటుచేస్తున్న ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. బయలుదేరిన వారిలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

మక్తల్: మండలంలోని అంబేద్కర్ భవన్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని శ్యాసనసభ్యులు చిట్టెం రామ్మో హన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ యువజన సంఘం సమస్యలపై మాట్లా డటమే కాకుండా వ్యయంతో కూడిన సేవ కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టౌన్‌ప్రెసిడెంట్ అమరెందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, నాయకులు చిన్న హను మంతు, శేఖర్‌రెడ్డి, బిల్డర్ తాయప్ప, మాజీ సర్పంచ్ అనుగొండ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌళిక సదుపాయాలు కల్పించాలి: బీఎస్ఎఫ్

కందనూలు: ఈనెల 3 నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రారం భమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది గురిచేసే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థికి ఫీజుతో ఎలాంటి సంబంధం లేకుండా హాల్ టికెట్స్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి పరీక్ష సెంటర్ దగ్గర ఏఎన్‌ఎంలను నియమించాలని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ఓఆర్ఎస్, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు పకడ్బం దీగా నిర్వహించాలన్నారు.

సమాజ అభివృద్ధికి యువత తోడ్పాటు అవసరం

తెలకపల్లి : సమాజ అభివృద్ధికి యువకుల తోడ్పాటు ఎంతో అవసరమని భగత్ సింగ్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు బి మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గౌరెడ్డి పల్లి గ్రామంలో భగత్ సింగ్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పెడ త్రోవపడ కుండా భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలని కోరారు. అనంతరం గ్రామంలో శ్రమదానం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు బి మల్లేష్ ఉపాధ్యక్షుడిగా జె రవి ,నరేష్ ,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చేగువేరా, శివ ,కిరణ్, సహాయ కార్యదర్శులు చిన్న రాజు, సాయి, రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు వెంకట్, కాసీం, నరసింహ, బాలకృష్ణ, బాలస్వామి, సుధాకర్, శ్రీకాంత్, గణేష్, కుమార్, సాయిబాబు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గట్టు: మండలంలోని బల్గేరలో శ్రీ దిగంబరస్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మండల జెడ్పీటీసీ బాసుశ్యామల హనుమంతు నాయుడు పాల్గొని రిబ్బన్‌కటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్రికెట్ మ్యాచ్ ఏ ఆటంకం లేకుండా నిర్వహించుకొని, గెలుపోవటంలో సమానంగా తీసుకోవాలని గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు, ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, మద్దిలేటి, బాసు నాయుడు, రామకృష్ణ, బాసు గోపాల్, గట్టుసాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోతులు కరిచి ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ- తిమ్మాజీపేట

మండల కేంద్రంలో కోతులు కరిచి ఇద్దరికీ గాయాలైన సంఘ టన ఆదివారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన సేవకుల రవి తను ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా అకస్మాత్తుగా కోతులు వెంబ డించి తలకు చేతులకు వీపుకు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అలాగే గ్రామానికి చెందిన బైటి ఆడుకుంటుండగా కోతి దాడిచేసి తీవ్రంగా కరిచాయి. ఇద్దరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. రవికి తీవ్రంగా గాయపరచడంతో మహబూబ్నగర్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికివెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. గ్రామ సర్పంచ్ సంబంధిత అధికారులు కోతులను గ్రామంలో ఉండకుండా చూడాలని వాపోతున్నారు.